# గ్యాస్ మంట

- ధరలను పెంచడానికి నిరసిస్తూ నిరసన
- బీజేపీకి వ్యతిరేక నినాదాలతో మారుమోగిన మణుగూరు
- మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి...
- అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచుతూ పేద ప్రజలపై భారం మోపుతున్న కేంద్రం...
- వచ్చే ఎన్నికలలో బిజెపి పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారు...
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



శామ్, మార్చి03(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడానికి నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,మహిళలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని గ్యాస్ సిలిండర్ ధరల పెంపుతో సామాన్యులపై భారం మోపుతున్నదని ఆయన అన్నారు, బిజెపి ప్రభుత్వం కేవలం బడా పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుంది అన్నారు, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలను ఇబ్బంది పెట్టే విధంగా గ్యాస్ సిలిండర్ ధరలను పెంచింద అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్నదని, తెలంగాణ





మహిళల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ గారు పాటుపడుతున్నారు అన్నారు, 2014 లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్యాస్ ధర 400 ఉంటే నేడు 1200 లకు చేరిందని, కేంద్రం అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచడంతో సామాన్య ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, మూడు రాష్ట్రాలలో ఎన్నికలు పూర్తికావడంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరోసారి పేద మధ్యతరగతి ప్రజలపై ఊహించని భారాన్ని మోపుతుందని అన్నారు, తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాలని సీఎం కేసీఆర్ గారు పింఛన్లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కేసీఆర్ కిట్టు వ్యవసాయానికి ఉచిత కరెంట్ లతో తెలంగాణలో ఆకలి కేకలు లేకుండా సంక్షేమ కార్యక్రమాలు చేస్తుంటే ప్రధానమంత్రి మోడీ పెట్రోల్ గ్యాస్ నిత్యాసర సరుకులు పెంచి దేశ ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారని అన్నారు.

## ఆదుకోవాల్సిన ప్రభుత్వం ధర్నా చేస్తే ఎలా..?

- చిత్తశుద్ధి ఉంటే ఆ సబ్సిడీ ధరలు ప్రభుత్వం భరించాలి
- బిఆర్ఎస్ ప్రభుత్వ ఆందోళనలు సిగ్గుచేటు
- టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు



శామ్, మార్చి03(కెరటం ప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధర పెంచితే అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటని, ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితి దొంగే దొంగ దొంగా అని అరుస్తున్నట్టు ఉందని ప్రభుత్వ ధర్నాలతో పొలిటికల్ మైలేజ్ రాదని టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు ఎద్దేవా చేశారు. కేంద్రం విధించిన భారాన్ని తగ్గించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రోడ్డెక్కి ఆందోళనలు చేయడం సిగ్గుమాలిన పని అంటూ నాగా సీతారాములు అన్నారు. అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు సిలిండర్లను పెట్టుకొని ఆందోళనలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చేతగాని తీరును స్పష్టం చేస్తుందని అన్నారు. అప్పట్లో కేంద్రం సిలిండర్ ధర పెంచితే వైఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ పెను భారాన్ని మోసి ప్రజలకు సిలిండర్ ధర తగ్గించి ఇచ్చిన సంఘటన ఒకసారి అదికార పార్టి నాయకులు గుర్తు చేసుకోవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం లోపల ఒక్కటే.. బయట వేరు అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ప్రజలకు భారాన్ని తగ్గించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మసలుకోవాలే తప్ప ఇలా బహిరంగంగా ఆందోళనలు చేపట్టి ఏం ఉద్ధరించారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న తీరును రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఎండగడతారని ఆయన అన్నారు. అధికార పార్టీ పొలిటికల్ మైలేజీ కోసం డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు సిలిండర్ ధర తగ్గించాలని.. చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వమే ఆ సబ్సిడీ ధరలు భరించాలని డిమాండ్ చేశారు.




## జిల్లా అధికారులతో ప్రభుత్వ విప్ రేగా భేటి

శామ్, మార్చి03(కెరటం ప్రతినిధి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రత్యేక సమావేశమయ్యారు. వారితో జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై, ఇతర మౌలిక వసతుల కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వినీత్ జి. ఐపిఎస్‌ను ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కలిశారు. పలు విషయాలపై చర్చించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయం నందు ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో ప్రత్యేక సమావేశమై గిరిజన ప్రాంతాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.





## ఘనంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం

శామ్, మార్చి03(కెరటం ప్రతినిధి)

వెంకటేశ్వర గని వెంకటేశ్వర దేవాలయంలో వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరిగింది. కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా జిఎం జక్కా రమేష్, ఆయన సతీమణి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపుకృష్ణ ,వికె సెవెన్ గని మేనేజర్ శంకర్, ఎస్ ఓటు జిఎం శ్రీరామ్ రమేష్, ఏజిఎం ఏ అండ్ ఎం రఘురాం రెడ్డి, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, పీవీకే 5 ఏజెంట్ రవీందర్, మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, జీకే ఓ సి మేనేజర్ రామచంద్ర మురళి, అడిషనల్ మేనేజర్ శ్రీని వాస్, ఎస్ఎస్ఓ రమణారెడ్డి, గోదావరి శ్రీనివాస్, శనిగరపు శంకర్, చెరుపల్లి నాగరాజు, గోపు కుమారస్వామి, విప్లవ రెడ్డి, జోసఫ్, మోహన్ రెడ్డి, ఎన్వి రావు ,బొబ్బల రవీందర్, రాజేశం ,బాలేరు, మధు, రాములు, అఖిలేష్, ప్రకాష్, రామ్ సింగ్ హనుమంతు కుమార్ రావు, కార్మిక సోదరులు కార్మిక కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణంలో తిలకించడం జరిగింది. అనంతరం అన్నదానం నిర్వహించారు.

